వర్షాకాలం వచ్చినా నీటి కష్టాలు తప్పవా

-అడుగంటుతున్న జలాశయాలు
-ఎండుతున్న బోర్లు
-సకాలంలో రాని నీటి ట్యాంకర్లు

హైదరాబాద్, జూలై 5 ప్రభావార్త: నగరానికి నీటిని అందించే అన్ని ప్రధాన జలాశయాల్లో నిల్వలు తగ్గుతుండడంతో రానున్న రోజులలో తాగునీటికి ఇబ్బందులు తప్పలేదు. గతేడాదితో పోల్చితే ఇదే సమయానికి నీటి నిల్వలు బాగానే ఉండేవి. ఈయేడు నీటి నిల్వలు భారీగా తగ్గాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మహానగర్ నీటి సరఫరాపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. రానున్న మహానగరానికి నీటి సరఫరా విషయంలో జలమండలి తర్జనభర్జన పడుతోంది. మరికొన్ని రోజులలో అత్యవసర పంపింగ్ చేస్తే తప్ప నగరానికి కృష్ణాజలాలు సరఫరా అయ్యే పరిస్థితి కనిపించడం లేదని జలమండలి ఆందోళన చెందుతోంది. నగరానికి నీటిని సరఫరా అందించే జలాశయాలలో నీటి మట్టం భారీగా తగ్గుతోంది. నాగార్జునసాగర్ కూడా నీటి నిల్వలు తగ్గుముఖం పడుతుండటంతో ఇక్కడి నుంచి అత్యవసర పంపింగ్ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఇప్పటికే సింగూరు జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభించింది. సాగర్ ప్రస్తుత నీటిమట్టం 514.40 అడుగుటు ఉండగా 510 అడుగులకు తగ్గితే మాత్రం ఎమర్జెన్సీగా పంపింగ్ చేస్తే తప్ప నీటిని అందించే పరిస్థితి ఉండదు. తాగునీటితో పాటు ఇతర అవరాసలకూ వాటర్ బోర్డు నీళ్లే దిక్కవుతున్నాయి. నీళ్ల కోసం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదురుచూస్తున్నారు. వేసవి ముగిసినా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. అక్కడక్కడా కురుస్తున్న వర్షాల కారణంగా మహానగరంలో నీటి ఇబ్బందులు తీరే పరిస్థితి కనిపించడం లేదు. సింగూరు జలాశయంలో 79 రోజుల వరకే నీరు సరిపోయేలా నీటి నిల్వలు ఉన్నాయి. ఎల్లంపల్లి జలాశయంలో 130 రోజు లకు సరిపడా నీరు మాత్రమే ఉంది.

సరిపోని వాటర్ ట్యాంకర్లు....

ఇండిపెండెంట్ ఇండ్లు, అపార్ట్‌మెంట్‌లలో వేసవి కారణంగా బోర్‌లు పని చేయక నీటి అవసరాలు తీరడం లేదు. నగరంలో ఒక్కో ఇంట్లో కనీసం రెండు, మూడు కుటుం బాలు ఉండడంతో వాటర్ బోర్డు సరఫరా చేసే నీళ్లు సరిపోవడం లేదు. దీంతో పలు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లాంటి ప్రాంతాలలో ఎక్కువగా ఇండిపెండెంట్ ఇండ్లు ఉన్నాయి. జలమండలి అధికారుల లెక్కల ప్రకారం ఐదు నుంచి 24 ఫ్లాట్లు కలిగిన అపార్ట్మెంట్కు నెలకు 30 ట్యాంకర్లను బుకింగ్ చేసుకోవచ్చు. 25 నుంచి 200 ఫ్లాట్లు కలిగినవారు నెలకు 60 ట్యాంకర్లను బుకింగ్ చేసుకోవచ్చు. రోజుకు మూడు ట్యాంకర్లను బుకింగ్ చేసుకోవచ్చు. రోజుకు ఒక ట్యాంకర్ బుకింగ్ చేసుకునే సదు పాయం కూడా ఉంది. ఒక్కో ఇంట్లో కనీసం రెండు, మూడు కుటుంబాలు ఉండడంతో వాటర్ బోర్డు సరఫరా చేసే నీళ్లు సరిపోవడం లేదు. ట్యాంకర్లను బుకింగ్ చేస్తే రెండు రోజుల కోసారి ఒకటి మాత్రమే అందుబాటులోకి వస్తోంది. దీంతో పలు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్‌బోర్డు విధించిన పరిమితి కారణంగా నీటి అవసరాలు తీరక మహానగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి ముగిసినప్పటికి ఎండల తీవ్రతకు నీటి అవసరాలు అధి కంగా ఉంటాయి. నెలకు కేవలం 8 ట్యాంకర్లే బుక్ చేసుకోవాలనే నిబంధనతో రెండు రోజులకోసారి ట్యాంకర్ అవసరమైన వారు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో నిత్యం జంట జలాశయాల నుంచి 27ఎంజీడీలు, కృష్ణా జలాలు 270ఎంజీడీలు, గోదావరి నుంచి 163ఎంజీడీలు, సింగూరు, మంజీరాల నుంచి 90ఎంజీడీల నీరు సరఫరా జరుగుతోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు కేవలం కొన్ని రోజులకు సరిపడానే ఉన్నాయి. జూన్, జూలై మాసాలు వచ్చినా వరుణ దేవుడు కరుణించకోవడంతో నీటి కష్టాలు తీరడం లేదు. నగర ప్రజలు ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ముందు, ముందు పరిస్థితి మరింత దారుణంగా మారేలా ఉన్నాయి.

హైదరాబాద్ వార్త

నగరంలో తొలి ఏరోబిన్ కంపోస్ట్ హార్వెస్ట్

ఎరోబిన్ కంపోస్ట్ హార్వెస్ట్‌పై సమీక్షిస్తున్న ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త

నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు అమలులో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ˇమోడరన్ ఆర్కిటెక్ట్స్ ఫర్ రూరల్ ఇండియ్యా (ఎంఎఆర్ఐ) స్వచ్ఛంద సంస్థ, స్వర్ణలతా మదర్సన్ ట్రస్ట్ (ఎస్ఎల్ఎంటిటి) భాగస్వామ్యంతో పీర్జాదిగూడలో చేపట్టిన తడి చెత్త ప్రాసెసింగ్ కోసం 5 ఎరోబిన్ కంపోస్టర్లను పైలట్ ప్రాజెక్ట్‌లో అమలు చేయడం జరిగినది. ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు పీర్జాదిగూడలోని పర్వతాపూర్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పార్క్‌లో నగరంలో తొలి ఎరోబిన్ కంపోస్ట్ హార్వెస్ట్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. స్థానిక రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులకు ఎరోబిన్ కంపోస్టర్ విధానంపై అవగాహన కల్పించడం, వారిని తమ కాలనీలలోనే తడి చెత్తను తామే నిర్వహించుకునేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం.ఇది తడి చెత్తను అత్యంత సమర్థవంతంగా సేంద్రీయ ఎరువుగా మారుస్తుంది. ఈ ఎరోబిన్ కంపోస్టర్స్‌కి ఎటువంటి కరెంట్ లేకుండా పూర్తిగా సహజమైన ఏరోబిక్ ప్రక్రియతో పనిచేస్తుంది. పట్టణ ప్రాంత నివాసాలకు అనుకూలంగా ఉండేలా ఇది ఎలాంటి దుర్వాసన రాకుండా, ఈగలు దోమల బెడద లేకుండా పనిచేస్తుంది. సాధారణ పద్ధతులతో పోలిస్తే ఇది చాలా వేగంగా కంపోస్ట్‌ను సిద్ధం చేస్తుంది. దీని కాంపాక్ట్ డిజైన్ కారణంగా ఇది గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లు,బల్క్ వేస్ట్ జనరేటర్లకు ఎంతో అనువైనది. ఇటీవల కమిషనర్,అడిషనల్ కమిషనర్‌లతో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ ప్రాజెక్టును కార్పొరేషన్ అంతటా విస్తరించాలని నిర్ణయించారు. కమిషనర్ ఆదేశాల మేరకు, ఎంఎంసిలోని ప్రతి సర్కిల్‌లో కనీసం ఒక ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ,రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలో ఈ ప్రాజెక్ట్‌ను విధిగా అమలు చేయనున్నారు. ఈ విస్తరణలో భాగంగా ఆగస్టు 1వ తేదీ నుండి ఎంపిక చేసిన 15 వ్యూహాత్మక ప్రాంతాలలో 80 ఏరోబిన్ యూనిట్లను ఏర్పాటు చేయనుంది.ఈ ప్రాజెక్ట్ అమలు చేసే ప్రాంతాలలో తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్త వేరు చేసే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్థానిక పారిశుధ్య కార్మికులు, హౌస్ కీపింగ్ సిబ్బందికి కావలసిన సాంకేతిక శిక్షణ ఇస్తారు. చెత్తను ఎక్కడికక్కడ స్థానికంగానే విభజించి, ప్రాసెస్ చేయడం ద్వారా, మున్సిపాలిటీకి రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా చెత్తను నిర్వహించడానికి కావలసిన డంపింగ్ యార్డుల కోసం అవసరమైన భూ భారం తగ్గుతుంది. తద్వారా పల్లెల్లాగే నగరాల్లో కూడా తడి చెత్తను విలువైన సంపదగా మార్చవచ్చని మున్సిపల్ అధికారులు తెలిపారు.సోమవారం జరిగిన సమావేశంలో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎంఎంసి పారిశుధ్య అదనపు కమిషనర్ రఘుప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి, ప్రాజెక్ట్ మేనేజర్ సుధా పోలేని, ప్రతినిధులు ఉమాకాంత్, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 26 వినతిపత్రాలు...

ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తార్నాకలోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను ప్రజలు నేరుగా కలిసి వారి సమస్యలు, ఫిర్యాదులను అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 26 వినతిపత్రాలు అందగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపించి తక్షణ పరిష్కారం కోసం కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

-ఎస్‌డబ్ల్యుఎం రూల్స్-2026 అమలులో మరో మైలురాయి

పీర్జాదిగూడలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పార్క్‌లో ఏర్పాటుచేసిన ఎరోబిన్ కంపోస్టర్ల పైలట్ ప్రాజెక్ట్

ప్రజా అవసరాలు పట్టకుండా కబ్జాలు

-హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు

హైదరాబాద్, జులై 6,ప్రభాతవార్త:

ఒకదగ్గర రహదారి కబ్జా, మరో చోట పార్కు, ఇంకో కాలనీలో నాలాపై నిర్మాణం.. ఇలా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కబ్జాదారులు మాయం చేస్తున్నారు. లే ఔట్ వేసినప్పుడే ఎంతో ముందు చూపుతో పాఠశాల, క్రీడాస్థలం, పార్కు, లైబ్రరీ కోసం కేటాయించిన స్థలాలు తర్వాత ప్లాట్లుగా మారిపోతున్నాయి. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసుకుని ఇళ్లు నిర్మించేస్తున్నారు. గతంలో ఎన్నో ఇలా కబ్జాలకు గురయ్యాయి. ఉన్నవాటిని కాపాడుకోవాలని నగర ప్రజలు హైడ్రాను ఆశ్రయిస్తున్నారు. హైడ్రా ప్రతి సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదు చేస్తున్నారు. వంద గజాల పార్కు లేదా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలం కబ్జా అయినా మోనంగా ఉండలేదు. హైడ్రాకు వచ్చి ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం, బోగారం గ్రామంలో సుచిరిండయా ప్రాజెక్టులో కొన్న ప్లాట్లను హోళిమేరి గ్రూప్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం ఆక్రమించుకుంది. దాదాపు 21 ప్లాట్లను ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. బేగంపేటలోని బ్రాహ్మనవాడ రోడ్డు నంబరు 7లో ఉన్న ఇల్లు కూలేందుకు సిద్ధంగా ఉంది. దానిని తొలగించి పక్కన ఉన్న వాళ్లకు ప్రమాదం లేకుండా

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

కాపాడాలని అక్కడి నివాసితులు కోరారు. చందానగర్ హుడా కాలనీలోని మంజీరా పైపులైను రోడ్డును ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తున్నారు. వెంటనే పనులు ఆపాలని కోరారు.ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులందాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్యపరిశీలించారు. ఫిర్యాదుల పరిష్కార బాధ్యతలను సబంధిత అధికారులకు అప్పగించారు.

కుమ్మరివాడ పిహెచ్‌సిలో డిఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్,జులై 6 ,ప్రభాతవార్త: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్ సోమవారం కుమ్మరివాడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు ,పరిశు భ్రత పరిస్థితులను పరి శీలించారు. అనంతరం గర్భిణీల స్త్రీల సంరక్షణ, శిశు టీకాలు, అంటు వ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, జూలై నెల డెంగ్యూ మాసమైనందు వలన మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా జగదంబ మహంకాళి దేవాలయము ఆషాడ జాతర బోనాల ఉత్సవాలు - 2026 సందర్భంగా, గోల్కొండ పరిధిలో భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి, వాటిని సమర్థవంతంగా నిర్వ హించాలని ఆదేశించారు.ఈకార్యక్రమములో డాక్టర్ ఎన్. మురళీధర్, ఎస్‌పిహెచ్‌ఓ వైద్యాధికారి, సిబ్బంది హాజరయ్యారు.

హాజరు రిజిస్టర్ పరిశీలిస్తున్న డిఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం

: సిఎంసి కమిషనర్ సృజన

హైదరాబాద్, జూలై 6,ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం చూపాలని సిఎంసి కమిషనర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం సిఎంసి న ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పౌరులు తమ సమస్యలు, వినతులు, సూచనలను నేరుగా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ శాఖాధిపతుల సమక్షంలో ప్రతి వినతిని సమీక్షించి, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మొత్తం 52 ఫిర్యాదులు అందగా టౌన్ ప్లానింగ్ - 42ఇంజినీరింగ్ - 9ఎంటమాలజీ (దోమల నియంత్రణ) - 1ప్రతి ఫిర్యాదును ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ ట్రాకింగ్ లింక్తో నమోదు చేయడం ద్వారా పౌరులు తమ ఫిర్యాదు పురోగతిని పారదర్శకంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. అన్ని శాఖలు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని ప్రతి ఫిర్యాదుపై సకాలంలో చర్యలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.

హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలపై తనిఖీ

హైడ్రా జిహెచ్ఎంసి కమిషనర్లతో పాటు కలెక్టర్ సంయుక్త విచారణ

ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు మేరకు అధికారుల పరిశీలన

నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిహెచ్ఎంసి ఆర్.వి.కర్ణణ్, కలెక్టర్ ప్రియాంక తదితరులు

హైదరాబాద్, జులై 6,ప్రభాతవార్త: హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నట్టు వచ్చిన ఫిర్యాదులను హైడ్రా, జీహెచ్ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్, ఆర్ వీ కర్ణన్ , హైదరాబాద్ కలెక్టర్ డా. ప్రియాంక అలా నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. తమ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టారని ఇరిగేషన్ శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో విచారించింది. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిన భవన నిర్మా ణానికి తమ నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఇరిగేషన్ శాఖ ఈ సంద ర్భంగా తెలిపింది. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారుల బృందం వెల్లడించింది.

భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ : కలెక్టర్ ప్రియాంక అలా

హైదరాబాద్,జూలై 6,ప్రభాతవార్త: రాజీవ్ రహదారి ఎస్‌హెచ్1 ఎలివేటెడ్ కారిడార్ సంబంధించిన భూనిర్వాసితులకు చెక్కులను అందచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో 7 మంది భూనిర్వాసితులకు నష్టపరిహారం చెక్కుల పంపిణీలో భాగంగా సుమారు నాలుగున్నర కోట్ల రూపాయలు అందించటం జరిగింది. నిర్వాసితులు చెక్కులు పొంది సంతోషం వ్యక్తం చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కదిరవన్ పలని, డిఆర్ఓ నారాయణ, , ఎల్.ఏ.ఓ ఎస్ హెచ్01 అవర్ణ, కార్యాలయ సిబ్బంది, భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు స్ట్రక్చర్‌కోడ్ ఆధారంగా నమోదు చేయాలి

ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలు తప్పక పాటించాలి -టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ జితేష్ పాటిల్

హైదరాబాద్,జులై 6,ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్-కళ్యాణ్ నగర్ పరిధిలో టీజీఎస్పీడీసీఎల్ సిఎండీ జితేష్ వి.పాటిల్ సోమవారం బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో ఫీడర్ వారీగా విద్యుత్ నిర్మాణాలు, స్ట్రక్చర్ కోడ్ ఆధారంగా వినియోగదారుల సేవల బిల్లింగ్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా సిఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు జారీ చేసే స్పాట్ బిల్లులు తప్పనిసరిగా సంబంధిత స్ట్రక్చర్ కోడ్ ఆధారంగానే నమోదు కావాలని, తద్వారా బిల్లింగ్ ప్రక్రియలో ఖచ్చితత్వం పెరిగి విద్యుత్ వ్యవస్థ నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. డీటీఆర్ స్థాయిలో వినియోగదారుల సేవల ఖచ్చితమైన మ్యాపింగ్ ద్వారా విద్యుత్ నెట్‌వర్క్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని, దీని ద్వారా లోపాలను వేగంగా గుర్తించడం, విద్యుత్ అంతరాయాల విశ్లేషణ, సాంకేతిక, వాణిజ్య నష్టాల నియంత్రణ వంటి అనేక ప్రయోజనాలు సాధ్యమవుతాయని తెలిపారు. విద్యుత్ వ్యవస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని పని ప్రారంభానికి ముందు తప్పని సరిగా లైన్ క్లియర్, వ్యక్తిగత భద్రతా పరికరాలు

బంజారా హిల్స్‌లో మీటర్ రీడింగ్, విద్యుత్ బిల్లులను పరిశీలిస్తున్న సిఎండీ జితేష్ విపాటిల్

ధరించడం, సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేయడం, ఆమోదిత భద్రతా పరికరాలు సాధనాలను వినియోగించడం వంటి అంశాల్లో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. భద్రతా నిబంధనల అమలే విద్యుత్ ప్రమాదాల ను పూర్తిగా నివారించే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్‌లను (డీటీఆర్‌లు) సందర్శించిన సీఎండీ, స్ట్రక్చర్ కోడ్ ఆధారంగా వినియోగదారుల సర్వీసుల మ్యాపింగ్ విధానం, బిల్లింగ్ సమయంలో డేటా నమోదు ప్రక్రియ, ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సవాళ్లు మరియు వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ తనిఖీలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, ఎస్ఈ (ఆపరేషన్స్) బంజారాహిల్స్, డీఈ (ఆపరేషన్స్) బంజారాహిల్స్, ఏడీఈ (ఆపరేషన్స్) అమీర్‌పేట్, ఏడీఈ (సీబీడీ) బంజారాహిల్స్, ఏఈ (ఆపరేషన్స్) కళ్యాణ్‌నగర్, ఏఏఓ ఈఆర్‌వో బంజారాహిల్స్‌తో పాటు ఎస్‌కే నగర్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

వెలగని వీధి దీపం...ఎవరిదీ ఈ భారం

చాంద్రాయణగుట్ట, జులై 6, ప్రభాతవార్త : పాతబస్తీలో వీధి దీపాలు అలంకారప్రాయంగా మారాయి. హైమాస్ట్, వీధి దీపాలు ఎవైనా రోజులు, నెలల తరబడిగా వాటి నిర్వాహణను పట్టించుకునే నాథుడే లేడు. ఆయా ప్రాంతాలలో అంధకారం అలముకుంటుంది. బస్తీవాసులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా జీహెచ్ఎంసిని పునర్విభజించిన తరువాత ఏర్పడిన సర్కిళ్ళలో నిర్లక్ష్యం తాండ విస్తుంది. సరియైన అధికారులు, సిబ్బంది, మెటీరియల్ లేని కారణంగా వీధి దీపాల నిర్వాహణ సక్రమంగా జరగటం లేదు. ఫలితంగా బస్తీలు, ప్రధాన రోడ్లు, కూడళ్ల లో వీధి దీపాలు వెలగటం మానేశాయి. ఉదాహరణకు చాంద్రాయణగుట్ట సర్కిల్ పరిధిలోని కేశవగిరి చౌరస్తా (చాంద్రాయణగుట్ట పోలీసుస్టేషన్ చౌరస్తా)లో గత పక్షం రోజులుగా హైమాస్టు దీపాలు వెలగక రాత్రివేళ చీకట్లు అలముకుంటున్నాయి. వాహనాల వెలుగుల్లో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. అడ్డదిడ్డంగా వచ్చే వాహనాలతో ఆమార్గంలో నడుచుకుంటూ వెళ్ళేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధాన కూడలి కావటంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఇక్కడ రోడ్డు ఇరుకుగా మారింది. వాహనాలను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రధాన రోడ్డును రెండుగా విభజించారు. దీంతో రోడ్డు మరింత ఇరుకైంది. బార్కాస్ నుండి గాంధీ విగ్రహం, చాంద్రాయణగుట్ట చౌరస్తా వైపు వెళ్ళేవారు రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తుండగా కొందరు డివైడర్ల మధ్యలోంచి దూసుకు వస్తు న్నారు. ఎవరు ఎక్కడి నుండి దూసుకు వస్తారో తెలియక పాదచారులు ఆందోళనతో అడుగులు వేయాల్సి వస్తుంది. పగటి సమయంలో ఇలా ఉంటే రాత్రివేళ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఇక జంగమ్మెట్ సర్కిల్ శివగంగానగర్ శివాలయం రోడ్డులో గత మూడు నాలుగు నెలలుగా వీధి దీపాలు వెలగటం లేదు. బస్తీకి ప్రధాన రోడ్డు, శివాలయానికి వెళ్ళే దారి కావటంతో ఈ మార్గంలో రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. వీధి దీపాలు సరిగా వెలుగక స్థానిక ప్రజలు రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా ఆయా సర్కిళ్ల ఎలక్ట్రికల్ విభాగం అధికారులు స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

చాంద్రాయణగుట్ట కేశవగిరి చౌరస్తాలో వెలగని హైమాస్ట్ దీపాలు

శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయానికి ట్రస్ట్ బోర్డు నియామకం

బేగంపేట జులై 6,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి దేవాలయానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ట్రస్ట్ బోర్డును నియమించింది.దేవాదాయ ధర్మాదాయ శాఖల చట్టం ప్రకారం మొత్తం 14మంది సభ్యులతో బోర్డును ఏర్పాటు చేస్తూ జీ ఓ ఆర్ టి నెం 403 ఉత్తర్వులు జారీ చేసింది.నూతన బోర్డు సభ్యులుగా సురిటి కామేశ్వర్, చెక్కల రాజేందర్,ఎం.కిరణ్,గుండెల్లి దేవి వర ప్రసాద్, మంత్రి సొనాలి,యాదగిరి శ్రీకాంత్,గౌరపల్లి రమేష్.గంట గీత,గుంటి మల్లిఖార్జున్,డాక్టర్ కటకం భాస్కర్ గుప్తా,సంజయ్ ప్రకాష్ ఉపాధ్యాయ,ఠాకూర్ హేమంత్ సింగ్,రాకేష్ అగర్వాల్,ఎం.శివకుమార్ లాల్ నియమితులయ్యారు.వీరితో పాటు ప్రత్యేక నిబంధనల మేరకు రామతీర్థ శర్మను ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ప్రభు త్వం నియమించింది.కొత్త కమిటీ సభ్యుల పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.సికింద్రాబాద్ దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ కొత్త సభ్యులతో త్వరలో ప్రమాణం స్వీకారం చేయించనున్నారు.సికింద్రాబాద్ బోనాల జాతర సమీపిస్తున్న తరుణంలో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన,ఆలయ పరిపాలన,అభివృద్ధి పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఉత్సవాలకు ముందే ఈ కొత్త బోర్డును ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అర్హులైన వారందరు ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించుకోవాలి

ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తున్న పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 6 ప్రభాతవార్త: పద్మారావునగర్ డివిజన్ పరిధిలోని చిలకలగూడ మార్కండేయనగర్‌లో జరిగిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయడంతో పాటు ఎస్ఐఆర్ కార్యక్రమం పట్ల ఓటర్లకు అవగాహన కల్పించారు. అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఏ కనకయ్య, పాషా సుధాకర్‌రెడ్డి, ముక్క శ్రీనివాస్, యాదగిరి, మహేంద్రగౌడ్, హరిచారి, నిమ్మ నాగలక్ష్మీ, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ జోన్ ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ సత్యనారాయణ

చాంద్రాయణగుట్ట, జులై 6, ప్రభాతవార్త : జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం నర్సిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. మలక్‌పేట్ నుండి రెండు, యాకుత్‌పురా నుండి ఒకటి, సంతోష్‌నగర్ నుండి రెండు చొప్పున మొత్తం ఐదు ఫిర్యాదులు అందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ సమస్యలున్నాయి. ఈ సందర్భంగా జెడ్సి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజవాణిలో అందిన అర్జీలపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బస్తీలు, కాలనీల ప్రజలు తమ ప్రాంతాల సమస్యలను ప్రజావాణి దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, ఎఎంసి రాజారావు, యాకుత్‌పురా డిసి సుభాష్ రావు, సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ హమీద్ పాల్గొన్నారు.

26న రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నికలు

సమావేశంలో పాల్గొన్న అసిస్టెంట్ ఎన్నికల అధికారి జై కిషన్,తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు

చార్మినార్,జూలై 6 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నికలు జూలై నెల 26వ తేదీన జరగనున్నాయని, ఈ నెల పదివ తేదీ వరకు అభ్యర్థులు తమ నామినేషన్‌లను దాఖలు చేయవచ్చు నని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి సంజీవి రెడ్డి,మాజీ ఉపాధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్‌లు తెలిపారు.పాతబస్తీ పురానాపూల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాత బైలాస్ ప్రకారం ఎన్నికలు జరుగుతున్నాయని,పదివ తేదీ వరకు ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పురానాపూల్‌లో అసిస్టెంట్ ఎన్నికల అధికారి (రిటైర్డ్ ఉద్యోగి) జై కిషన్‌కు నామినేషన్ పత్రాలు అందజేయాలని తెలియజేశారు.డిఎస్ఓ గుర్తింపు పొందిన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులతో రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నికల నిర్వాహణ జరుగుతున్నదని,పోటీ చేయనున్న అభ్యర్థులు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించ వలసి ఉంటుందని వారు తెలిపారు.11వ తేదీన నామినేషన్ల పరిశీలన,12న పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన,26 వ తేదీ ఉదయం 10గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు ఓటింగ్,సాయంత్రం 3 గంటలు నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందనివారు తెలియజేశారు.ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున్‌గౌడ్,సలహాదారులు మనోజ్ కుమార్,మాజీ ఉపాధ్యక్షులు ఇంద్రసేన గుప్త,కుమారి,ప్రతినిధులు పెంటన్నలు పాల్గొన్నారు.

బాగ్ లింగంపల్లిలో వరల్డ్ మెకానిక్స్ డే వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న మదుసూదన్ గౌడ్, నాగరాజుగౌడ్,

చిక్కడపల్లి జులై 6 (ప్రభాతవార్త) :

బాగ్ లింగంపల్లిలో చిక్కడపల్లి టూ వీలర్స్ మెకానిక్స్ ఆధ్వర్యంలో వరల్డ్ మెకానిక్స్ డేను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్ వృత్తి సమాజానికి ఎంతో సేవలను అందిస్తుందని మెకానిక్ నిపుణులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మదుసూదన్ గౌడ్, నాగరాజుగౌడ్, కార్యక్రమంలో మెకానిక్ లు ఎస్వీరెడ్డి. వెంకట్రెడ్డి, సీతరాంరెడ్డి, శ్రీనివాస్, మాదన్రెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ ఫుడ్స్ బిస్కెట్ కంపెనీలో అధికారుల తనిఖీలు

ఉప్పల్, జూలై 6 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని గోల్డెన్ ఫుడ్స్ బిస్కెట్ కంపెనీలో సోమవారం ఎంఎంసి అధికారుల తనిఖీలు నిర్వహించారు. ఎంఎంసి ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో బిస్కెట్ కంపెనీలో తనిఖీలు నిర్వహించి అపరిశుభ్ర వాతావరణంలో తయారు చేస్తున్న బిస్కెట్లు, ఇతర పదార్థాలను సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.ఉప్పల్‌లోని ఉప్పల్‌లోని గోల్డెన్ ఫుడ్స్ బిస్కెట్ కంపెనీలో గత కొద్ది రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా బిస్కెట్లు తయారు చేస్తున్నారు. దీంతో అధికారులు సోమవారం దాడి చేసి కంపెనీలో పరిశీలించారు. కంపెనీ ప్రాంగణంలో తగినంత వెలుతురు లేకపోవడం వల్ల, కనిపించడం మరియు పరిశుభ్రత పరిస్థితులు దెబ్బతిన్నాయని తెలిపారు. కీటక నిరోధక జాలీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల, కీటకాలు సులభంగా లోపలికి ప్రవేశిస్తున్నాయని తెలిపారు. కంపెనీ ప్రాంగణం అంతటా ఈగలు కనిపిస్తున్నాయని, దీనివల్ల ఆహారం కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపారు. కీటక నియంత్రణ రికార్డులు మరియు పత్రాలు నిర్వహించడం లేదని, కార్మికుల వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం లేదన్నారు. ప్రాథమిక పరిశుభ్రత పద్ధతులను కూడా కంపెనీ కార్మికులు పాటించలేదన్నారు. తయారీ మరియు ప్యాకేజింగ్ ప్రక్రియలు అపరిశుభ్రమైన పరిస్థితులలో జరుగుతున్నాయని తెలిపారు. కంపెనీకి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

క్యాంపు కార్యాలయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులు అర్పిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

ప్రగతి నగర్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పిస్తున్న బిజెపి శ్రేణులు

బిజెపి నగర కార్యాలయంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతం రావు ,బిజెపి నాయకులు



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రముఖ సంఘసేవకులు అమృత్ కుమార్ జైన్, నవభారత్ నిర్మాణ సంఘ్ అధ్యక్షుడు ఎస్. రవి కుమార్,

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బిజెపి నేతలు పూలమాలేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో గోల్కొండ ఇన్చార్జ్ శ్రీధర్, సీనియర్ నాయకుడు అంజన్ మామ,డివిజన్ అధ్యక్షుడు పసువుల సందీప్ ముదిరాజ్ ,బొక్క బాల్ రెడ్డి,కోరని సదానంద్, సత్యనారాయణ ముదిరాజ్, వనిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

రాంనగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న హర్యాన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



అమీర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం. హనుమంతరావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన అరుంధతీ సేవా మండలి అధ్యక్షులు ఎం.కృష్ణ,ఎన్నికల కమిటి చైర్మన్ ఎ.రవీందర్ తదితరులు

బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

డా.బాబూ జగజ్జీవన్ రామ్ కు నివాళులు అర్పిస్తున్న తెలంగాణా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మి.

జగ్జీవన్‌రామ్ కుమార్తె లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌తో జగ్జీవన్‌రామ్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి తదితరులు

యూసుఫ్‌గూడ డివిజన్‌లో నిర్వహించిన జగ్జీవన్‌రాం వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాగంటి సునీతాగోపీనాథ్

జగ్జీవన్‌రామ్ సేవలు వెలకట్టలేనివి

తెలుగు విశ్వవిద్యాలయంలో 5వరోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

నాంపల్లి, జూలై 6 ప్రభాతవార్త : తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వివిధ కోర్సుల విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, పిహెచ్‌డి పరిశోధకులు తదితరులు తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడాలి-విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయొద్దు-తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడాలి-విశ్వవిద్యాలయం మాది-ఒక్క అంగుళం కూడా ఎవ్వరికీ ఇవ్వం అంటూ విద్యార్థుల నినాదాలతో నాంపల్లి విశ్వవిద్యాలయ ప్రాంగణం హోరెత్తింది. విశ్వవిద్యాలయాన్ని పరిరక్షించాల్సిందిపోయి విద్యార్థులకు వ్యతిరేకంగా ప్రైవేట్ వ్యక్తులకు, ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న రిజిస్ట్రార్, ఉపాధ్యక్షుడు డౌన్‌డౌన్ అంటూ పెద్దయెత్తున నిరసిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో భాగంగా విద్యార్థుల రిలే నిరాహారదీక్షలు 5వ రోజుకు చేరాయి. తెలుగు విశ్వవిద్యాలయ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ ఉద్యమం ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగదని, తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు రిలే నిరాహారదీక్షలు, ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. చెన్నప్పరెడ్డి కమిషన్ ప్రకారం ఒక్కసారి విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములు,

రిలే నిరాహారదీక్షలు చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, నాయకలు,

భవనాలను తిరిగి ప్రభుత్వం వెనక్కి తీసుకునే హక్కు లేదని విద్యార్థులు గుర్తుచేశారు. ఈనాటి రిలే నిరాహారదీక్షలు, ఉద్యమంలో పిహెచ్‌డి పరిశోధకులు జనార్ధన్, సుజాత దీక్షిత్, లీలావతి, సంతోష్, అంజయ్, సురేష్ తదితరులతోపాటు విద్యార్థులు-పూర్వ విద్యార్థులు రాంబాబు, తలావత్ గోపాల్, బి.శారద, ఎస్.ఆదిత్య, వి.ప్రకాష్, ఉదయ్‌కిరణ్, అఖిల్‌సాగర్, కళ్యాణ్, అంజి, నర్సప్ప. బోధనేతర సిబ్బంది డా. శ్రీనివాసన్, డా. బి.వి. సత్యనారాయణ, డా. వెంకటేశ్వర్లు, పెద్దసంఖ్యలో వివిధ విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

రూ.5.45 లక్షల విలువైన బంగారు ఆభరణాల చోరీ

జూబ్లీహిల్స్, ?జూలై 6, ప్రభాతవార్త: బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ ఇంట్లో రూ.5.45 లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురుబ్రహ్మ నగర్‌లో నివసించే పూజారి సురేఖ జూన్ 7న ఓ కుటుంబ కార్యక్రమానికి హాజరై వచ్చిన అనంతరం 21.8 తులాల బంగారు ఆభరణాలను ఇంట్లోని అల్మారాలో భద్రపరిచారు. జూలై 5న ఉదయం పూజకు సిద్ధమవుతూ అల్మారా తెరిచి చూడగా ఆభరణాలు కనిపించలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని చోరీ చేసినట్లు గుర్తించి బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ.5.45 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో పబ్ బయట బీరు సీసాలతో దాడి

జూబ్లీహిల్స్ జూలై 6, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్‌లోని ఓ పబ్ బయట యువకులపై గుర్తుతెలియని వ్యక్తులు బీర్ బాటిల్‌తో కొట్టి గాయపరిచిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో బాధితుల మెడలో ఉన్న సుమారు 10 తులాల బంగారు గొలుసులు మాయమైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన ఎం. కిషోర్ కుమార్ రెడ్డి తన స్నేహితులు ఆదిత్య, నితీష్, సుభానీలతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లోని క్లబ్ రోగ్ పబ్‌కు వెళ్లాడు. జూలై 5 తెల్లవారుజామున 12.45 గంటల సమయంలో పబ్ నుంచి బయటకు వచ్చిన అనంతరం గుర్తుతెలియని వ్యక్తులు నితీష్‌పై దాడి చేశారు. దీనిపై ప్రశ్నించగా వారంతా దుర్భాషలాడుతూ కిషోర్ కుమార్ రెడ్డి, అతని స్నేహితులపై కూడా దాడి చేశారు. ఈ క్రమంలో కిషోర్ కుమార్ రెడ్డి తలపై బీర్ బాటిల్‌తో కొట్టగా గాయమైంది. అలాగే ఆదిత్యపై కూడా దాడి చేశారు. ఈ ఘటన అనంతరం కిషోర్ మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసు, ఆదిత్య మెడలో ఉన్న 8 తులాల రెండు బంగారు గొలుసులు కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిన్నంటిన కనకదుర్గ నృత్యకుసుమాల భరతనాట్య విన్యాసాలు

చిన్నారుల భరతనాట్య విభావరిలో దృశ్యాలు

రవీంద్రభారతి, జూలై 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కనకదుర్గ నృత్యవిభావరి ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్, తెలుగు విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు లయన్ నిర్మలా ప్రభాకర్ పర్యవేక్షణలో సోమవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కనకదుర్గ నృత్యకుసుమాల భరతనాట్య విన్యాసాలు మిన్నంటి ఆహూతులైన అశేష ప్రేక్షకులను తన్మయుల్ని చేశాయి. పలు అంశాలను శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ఒలికి స్తూ ప్రదర్శించిన భరతనాట్యం ఆహూతులను మంత్రముగ్ధులను చేసి ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథు లు చిన్నారి కళాకారులను ఎంతగానో అభినందించి శుభాశీస్సు లందజేసి డైరెక్టర్ నిర్మలా ప్రభాకర్ కళాసేవను ప్రశంసించారు.

బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

గోల్కొండ బోనాల నిర్వహణ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు.

మెహిదీపట్నం, జులై 06, ప్రభాతవార్త : బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. బోనాలు ఉత్సవాలు పురస్కరించుకొని సోమవారం సాయంత్రం గోల్కొండ కోటలోని సంబంధిత అధికారుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను ప్రభుత్వం నిధులతో నిర్వహిస్తామని అంతేకాకుండా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా మాట్లాడుతూ ఈ బోనాల ఉత్సవాల కోసం వివిధ అధికారుల అందరు కలిసి సమన్వయంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ బోనాల ఉత్సవాల్లో బోనాలు ఎత్తుకొని వచ్చే మహిళలకు ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా బోనాల ఉత్సవాలలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. అడిషనల్ సీపీ ఇక్బాల్ మాట్లాడుతూ గోల్కొండ బోనాల ఉత్సవాలకు భారీ ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుం టారని అందుకోసం భారీ బందోబస్తు కూడా చేస్తున్నట్లు పేర్కొన్నారు. లంగర్ హౌస్ చౌరస్తాలోని గుంతలను పూడ్చాలని స్థానికులు కోరారు. జలమండలి, విద్యుత్, జిహెచ్ఎంసి, పాల్గొన్నారు.

నెలకు 20.వేల లీటర్ల నీటిని సరఫరా చేయాలి : బిజెపి

నార్సింగి, జూలై 6 ప్రభాతవార్త : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజలకు సరఫరా చేస్తున్న విధంగానే నార్సింగి సర్కిల్ ప్రజలకు నెలకు 20.వేల లీటర్ల ఉచిత మంచినీటిని సరఫరా చేయాలని కోరుతూ జల మండలి ఎండి అశోక్‌రెడ్డికి బిజెపి నేతలు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు మెండె నాగేష్ మాట్లాడుతూ నార్సింగి సర్కిల్ సైతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నా తాగునీటి సరఫరాలో వివక్ష చూపడం తగదన్నారు. ఈ ప్రాంత ప్రజలు టంచన్‌గా ఆస్థి పన్నులు చెల్లిస్తున్నా మంచినీటిని సరఫరా చేయడంలో అధికారులు తాత్సారం చేయడం బాధాకరమైన విషయమన్నారు. క్యాన్ నెంబర్ జనరేట్ అయినప్పటి నుంచే బిల్లులు వేయాలని, పాతవి వేస్తే ప్రజలు కట్టలేరన్నారు. వర్షాకాలం ప్రారంభమైనా నార్సింగి సర్కిల్ ప్రజలు ఇంకా ట్యాంకర్ నీటిపైనే ఆధారపడి జీవిస్తున్నారని, జల మండలి ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి కటకటను తొలగించాలని నాగేష్ కోరారు. వినతిపత్రం చదివిన ఎండి అశోక్‌రెడ్డి స్పందిస్తూ వీలైనంత త్వరలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారని నాగేష్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు అంజన్ కుమార్‌గౌడ్, లక్ష్మీనారాయణ, శివరాజ్, బ్రహ్మచారి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

20.వేల లీటర్ల ఉచిత నీటిని సరఫరా చేయాలని ఎండికి వినతిపత్రం ఇస్తున్న బిజెపి నేతలు

సాహిత్యం నూతన దర్శనం గ్రంథ ఆవిష్కరణ

వేమూరి కమలాకర్ సుజాత రచించిన సాహిత్యం నూతన దర్శనం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి. శ్రీనివాస్

చిక్కడపల్లి జులై 6 (ప్రభాతవార్త) : చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై గానసభ నిర్వహణలో, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరుగుతున్న ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ "సాహితీ సప్తాహం"లో భాగంగా సోమవారం వేమూరి కమలాకర్ సుజాత రచించిన"సాహిత్యం నూతన దర్శనం" గ్రంథ ఆవిష్కరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి. శ్రీనివాస్ గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ చేసిన ప్రతి రచనపై పరిశోధనలు చేయడానికి తగినంత విలువైన సమాచారం లభిస్తుందని ఆయన కొనియాడారు. సాహితీవేత్త కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యంపై రచయిత్రి సుజాత సరికొత్త అంశాలను సృజించారని, పుస్తకంలో ఆమె చేసిన విశ్లేషణ అద్భుతంగా ఉందన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీశంకర్ పాల్గొనగా కార్యక్రమానికి ముందు రత్నమాల బృందం ఆలపించిన సంగీత గాన గోష్టి సభను రంజింపజేసింది.

బిఆర్ఎస్ హయాంలోనే పాతబస్తీ అభివృద్ధి

బైక్ ర్యాలీలో పాల్గొన్న శ్రీకాంత్, మహ్మద్ ఇలియాస్ ఖురేషీ

చార్మినార్,జూలై 6 ప్రభాతవార్త : బిఆర్ఎస్ హయాంలోనే పాతనగరం అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ అన్నారు.పాతబస్తీలోని పలు బస్తీల నుంచి బిఆర్ఎస్ నాయకులు ద్విచక్ర వాహనాలపై బైక్ యాత్రగా తెలంగాణ భవన్‌కు వెళ్లారు.బిఆర్ఎస్ పార్టీలో కొత్తగా చేరిన యువతకు పుస్తె శ్రీ కాంత్ పార్టీ కండువాలు కప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్అధికారంలో ఉన్న సమయంలో పాతబస్తీ పురోగతి కోసం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు.సీనియర్ బిఆర్ఎస్‌నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ మాట్లాడుతూ పాతనగరంలో బిఆర్ఎస్ పటిష్టత కోసం నాయకులు పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పంజాగుట్టలో ఐదు స్పాలపై పోలీసుల మెరుపు దాడులు.

జూబ్లీహిల్స్, జూలై 6, ప్రభాతవార్తః పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న స్పాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక బృందాలు అమీర్‌పేట్, సోమాజిగూడ ప్రాంతాల్లోని హీల్ స్పా, స్పార్కిల్ స్పా, నీలం స్పా, డాజిల్ థాయ్ స్పా, వైల్డ్ స్టోన్ వెల్‌నెస్ స్పాలపై ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. దాడుల్లో స్పా యజమానులు, మేనేజర్లు, మహిళా థెరపిస్టులు, టెలీకాలర్‌తో పాటు అక్కడ ఉన్న పలువురు కస్టమర్లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తనిఖీల సందర్భంగా ఆయా స్పాల నుంచి పలువురికి చెందిన మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల పరిశీలనలో స్పాల నిర్వహణలో పలు నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ప్రొఫెషనల్ థెరపిస్టులను నియమించకపోవడం, సీసీటీవీ కెమెరాల నిర్వహణలో లోపాలు, అర్హత కలిగిన వైద్యులు లేదా ఫిజియోథెరపిస్టులు లేకపోవడం, వినియోగదారుల పూర్తి వివరాలతో రిజిస్టర్ నిర్వహించకపోవడం వంటి అంశాలను గుర్తించారు. ఈ ఘటనలపై సంబంధిత స్పా యజమానులు, నిర్వాహకులు, సిబ్బందిపై పలు సెక్షన్లతోపాటు, సిటీ పోలీస్ చట్టంలోని నిబంధనల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

రూ.2 కోట్ల రుణం తీసుకుని మోసం.. సినీ నిర్మాత ఫిర్యాదు

జూబ్లీహిల్స్ జూలై 6, ప్రభాతవార్త: రూ.2 కోట్ల వ్యక్తిగత రుణం తీసుకుని తిరిగి చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడిన ఒకరిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన సినీ నిర్మాత, మైనింగ్ వ్యాపారి బల్గూరి రజిత్‌రావు కుమార్‌రావుకు వెంకట అనీష్ రెడ్డి పరిచయమయ్యాడు. తన సినిమా ప్రాజెక్టుకు సంబంధం లేదని, వ్యక్తిగత అవసరాల కోసం రూ.2 కోట్ల రుణం కావాలని, రెండు రోజుల్లో తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. దీంతో ఫిర్యాదుదారు తన సొంత నిధులతో పాటు వ్యాపార భాగస్వామి నుంచి రూ.40 లక్షలు సమకూర్చి, 2025 సెప్టెంబర్ 1న మొత్తం రూ.2 కోట్లను వెంకట అనీష్ రెడ్డి సూచించిన బ్యాంకు ఖాతాకు బదిలీ చేశారు. అయితే పలుమార్లు డబ్బులు కోరినా నిందితుడు వివిధ కారణాలు చెబుతూ వాయిదా వ

తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోండి : బండి రమేష్


వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ హరి శంకర్‌తో మాట్లాడుతున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, జూలై 6, ప్రభాతవార్త
కూకట్‌పల్లి నియోజకవర్గంలో గల కాలనీలతోపాటు మురికివాడల్లో సైతం తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం కెపిహెచ్‌బి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) హరి శంకర్‌ను కలిశారు. వాటర్ వర్క్స్ పరిధిలోకి వచ్చే సఫ్దర్ నగర్, దీన్ దయాళ్ నగర్, మోతి నగర్ 15వ ఫేస్‌లలో కొత్తగా డ్రైనేజీ లైన్లు నిర్మాణం మోతి నగర్‌లో వాటర్ సంపు నిర్మించాలని బండిరమేష్ సూచించారు. మురికి వాడల్లో 20 వేల లీటర్ల ఉచిత త్రాగునీరును అందించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు డీజీఎం లు త్రినాథరావు, చంద్రశేఖర్, లక్ష్మయ్య, తూము వేణు, సతీష్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, రాజేష్, మైఖేల్, ఫణి కుమార్, రజిత, వనజ, మాధవి పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడూ భాగస్వామి కావాలి - ఎమ్మెల్యే దానం నాగేందం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

జూబ్లీహిల్స్, జూలై 6, ప్రభాతవార్త:
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్ పిలుపునిచ్చారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్, ఫిలింనగర్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలను సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్లు సక్రమంగా నమోదు అయ్యేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మా మిడి నర్సింగ్‌రావు, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేష్, గుంటి నగేష్, సాగర్, ఆకుల రాజు, అబ్దుల్ గని, సహదేవ్, నడిమింటి కృష్ణ, గౌస్‌బాయి, సంపంగి కిరణ్, పద్మ, దానమ్మ, మల్లేశ్వరమ్మ, చంద్రమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు. భగత్‌సింగ్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎస్ఐఆర్‌పై అవగాహన పొందారు.

10న ఓయూలో మెగా జాబ్ మేళా

సైఫాబాద్, జులై 6 ప్రభాతవార్త: తెలంగాణ ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్, జివికే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 10న ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ భవన్‌లో ఉచితంగా మేగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు డా. జయ్‌రామ్, డా.ఎంజి రాంచంద్రన్, ఫౌండేషన్ చైర్మన్ విద్యాకుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈమేళాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ తదితర కోర్సులు చదివిన అభ్యర్థులు పాల్గొన వచ్చునని తెలిపారు.

తలసాని శంకర్ యాదవ్ స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభం..

సంజీవరెడ్డి నగర్, జూలై 6, ప్రభాతవార్త:
విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు క్రీడలపైనా సమాన ఆసక్తి కనబరిచి సర్వతోముఖ అభివృద్ధి సాధించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం అమీర్‌పేటలోని ధరంకరం రోడ్డులో ఉన్న మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తలసాని శంకర్ యాదవ్ ద్వితీయ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ముందుగా తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, అనంతరం బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి యువ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. టోర్నీలో పాల్గొంటున్న జట్ల వివరాలు అందిస్తే వారికి

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని

క్రికెట్ కిట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో సుమారు 100 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్, సురేష్ గౌడ్, రమేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, కూతురు నర్సింహ, కట్టా బలరాం, రాజేష్ ముదిరాజ్, బాబా, ప్రకాష్ గౌడ్, ప్రదీప్ గౌడ్, ఉత్తమ్ సింగ్, సచిన్ పాల్గొన్నారు.

రెండవసారి అరుంధతి సేవా మండలి అధ్యక్షులుగా కృష్ణ

కృష్ణకు నియామకపత్రాన్ని అందచేస్తున్న ఎన్నికల కమిటిచైర్మన్ ఎద్దుల రవీందర

గోషామహల్, జూలై 6ప్రభాతవార్త:
తనపై నమ్మకం ఉంచి రెండవ సారి చుడీబజార్ అరుంధతీ సేవా మండలి కేంద్ర కమిటి అధ్యక్షులుగా ఎన్నుకోవడం సంతోషదాయకమని అధ్యక్షులుగా ఎన్నికైన మిద్దెకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో మిద్దెకృష్ణకు 253 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి జనార్దన్163 వచ్చాయి. 90 ఓట్ల మెజార్టీతో మిద్దె కృష్ణ జనార్దన్‌పై ఘన విజయం సాధించారు. కేంద్రకమిటి కింద ఉన్న 26 బస్తీల్లో ఉన్న కుల సంఘంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లుల ఎన్నికల కమిటి ఎద్దుల రవీందర్, వైస్ చైర్మన్ పాలెం వెంకటేష్‌లు తెలిపారు. విజయం సాధించిన మిద్దె కృష్ణకు నియామక పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో ఎన్నికల కమిటి సభ్యులు డి.యాదయ్య, మిఠ కడప లక్ష్మినారాయణ, జెన్నుశ్యామ్, దేవేందర్ పాల్గొన్నారు.

స్కూల్‌లో ఘనంగా గ్లోపీస్ వేడుకలు

శాంతి జ్యోతిని వెలిగిస్తున్న ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తదితరులు

కంటోన్మెంట్, జూలై 6 ప్రభాతవార్త: దేశమంతటా సామరస్యం, కరుణ, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని వ్యాప్తి చేయడానికి శాంతి జ్యోతిని ప్రతిష్టాత్మకంగా అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో ఢిల్లీపబ్లిక్‌లో నిర్వహించిన గ్లోపీస్ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తును గుర్తు చేస్తూ శాంతి, సానుభూతి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి చిన్మయ మిషన్ అధిపతి స్వామి సర్వేశానంద, బ్రహ్మకుమారి సంస్థ సిస్టర్ మంజూ, మహా బోధి బుద్ధ విహార నిర్వాహకులు బిక్కు బుద్ధపాల, మౌల్వి హాఫిజ్ ఖారీ, డాక్టర్ ఏ.క్రిస్తురాజ్, సిక్కు గురువు, జ్ఞాని జగ్‌దేవ్ సింగ్ వంటి వివిధ మతాలకు చెందిన పెద్దలు పాల్గొని ఆధ్యాత్మిక శోభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 2 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఏటిసి ఏర్పాటుకు చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట, జూలై 6 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఎంటర్ ఏటీసీ ఏర్పాటు, పాలిటెక్నిక్ కళాశాలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారంపై కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ దృష్టికి తెచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, జ్యోతి, మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన బద్రి నాథ్ యాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు విజ్ఞప్తి చేస్తున్న ప్రిన్సిపాల్ సతీష్, కాంగ్రెస్ నేత బద్రి యాదవ్ తదితరులు

15న ఆర్‌పిఐ అధ్యక్షుడు రాందాస్ అథవాలే రాక

సైఫాబాద్, జులై 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో పార్టీ పటిష్టత కోసం కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు రాందాస్ అథవాలే ఈ నెల 15న హైదరాబాద్ నగరానికి రానున్నారని ఆర్‌పిఐ జాతీయ కార్యదర్శి, తెలుగు రాష్ట్రాల ఇంచార్జి పేరం శివనాగేశ్వర్‌రావు చెప్పారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యకర్తల సమావేశంలో 15వ తేదీన జరుగుతుందని, పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతం, సభ్యత్వం నమోదు తదితర కార్యక్రమాలపై సభలో దిశా నిర్దేశం చేయనున్నారని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు, యువజన ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, రానున్న సంస్థాగత ఎన్నికలు, నిర్మాణం, సామాజిక న్యాయం తదితర అంశాలపై కూడా కేంద్ర మంత్రి సందేశాన్ని ఇస్తారన్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు రత్న ప్రసాద్, మేడి సతీష్‌కుమార్, రవికుమార్, సచిన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీరు డా.బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని బషీర్‌బాగ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న పేరం శివనాగేశ్వర్‌రావుగౌడ్

తెలుగుదేశం పార్టీని తిరుగులేని రాజకీయ శక్తిగా మార్చటమే లక్ష్యం

ముషీరాబాద్, జులై 6, ప్రభాతవార్త: తెలంగాణలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని ఒక రాజకీయ శక్తిగా మార్చటమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టీడీపీ రాష్ట్ర నాయకులు శ్రీపతి సతీష్, పోలపల్లి అశోక్‌లు పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ నగర కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నాయకులు నల్లెల్ల కిషోర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సతీష్, అశోక్‌లు హాజరై మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సమాయత్తం కోసం పార్టీలో నాయకులంతా సమిష్టిగా పనిచేస్తూ డివిజన్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేదిశగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. ఈనెల 9వ తేదీ ప్రారంభం కానున్న తెలుగుదేశం ప్రజాపథం కార్యక్రమం మొదటగా ముషీరాబాద్ నియోజకవర్గం, చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద నిర్వహించబడుతుందని తెలిపారు. నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ ప్రారంభమయ్యే తెలుగుదేశం ప్రజాపథం కార్యక్రమం రెండు రోజులకు ఒక్కో డివిజన్ ప్రకారం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని మొత్తం 38 డివిజన్‌లపై ప్రత్యేక దృష్టి సారించి, పార్టీని బలోపేతం చేయటమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో రాజకీయ పొత్తు కుదిరితే, రాష్ట్రంలో పార్టీని ప్రథమ స్థానంలో నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM IV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MEDIPALLY
O.S. No. 341OF 2026

Between:
1. Amrutham Sudha W/o. Late Shiva Ramulu Amrutham, Aged about: 59 years, Occ: Housewife.
2. Bhoingir Annapurna W/o. B. Mohan Kumar, D/o. Late. Shiva Ramulu Amrutham, Aged about 39 years, Occ; Housewife
3. Amrutham Ramya Krishna S/o Late Shiva Ramulu Amrutham, Aged about : 39 years, Occ: Business
4. Dhana Lakshmi Bharath W/o. Venkat Ramana Bharath, D/o. Late. Shiva Ramulu Amrutham, Aged about 39 years, Occ; Housewife
5. Amrutham Raja S/o Late Shiva Ramulu Amrutham, Aged about: 35 years, Occ: Business
6. Amrutham Raviteja S/o Late Shiva Ramulu Amrutham, Aged about : 34 years, Occ : Business
7. Amrutham Naryana Prasad S/o Late Shiva Ramulu Amrutham, Aged about : 32 years, Occ : Business: All above are Resident of H.No.7-132, Sudha Mansion, Main Road, Ghatkesar, Medchal-Malkajgiri District-501301. ...Plaintiffs

AND
1. The Tahsildar, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
2. ALL CONCERNED ...Defendants

NOTICE
That the above named plaintiff filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Late Shiva Ramulu Amrutham, who died intestate, on 24-09-2021 due to ill-heath by leaving behind the plaintiffs as his legal heirs the above suit is pending before the Hon'ble Principal Junior Civil Judge, Cum IV Addl. Judicial Magistrate of First Class, Medchal-Malkajgiri District at Medipally and the above suit is posted on 23-07-2026 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 23-07-2026. At: 10:30 AM either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SCHEDULE OF PROPERTY
All the open Plot No. 447 B and 447 A in Phase V sector C Divya nagar consisting survey no 43(part 44, 55, 56, 57, 58 and 59) admeasuring 200Sq.yrds., or 167.2 Sq.meters., situated at Kachiwani Singaram village and Grampanchayat, Ghatekesar Mandal Rangareddy Dist (New Medchal Malkajgiri dist) and bounded as follows by: NORTH : Plot No.429 & 430, SOUTH: 30' Wide Road, EAST : Plot No 447 "A", WEST: Plot No 447 "B"

(BY ORDER OF THE COURT)
V. PRABHAKAR REDDY
ADVOCATE
H.No. 3-155/F6, Kondal Reddy Nivas, Buddha Nagar, Colony, Opp: Uppal Bus Depot, Hyderabad.
Phone no: 9848513160

ప్రజావాణిలో ప్రజల వినతుల స్వీకరణ..

కొంపల్లి, జూలై 6, ప్రభాతవార్త
కొంపల్లి సర్కిల్-56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం ఒక వినతి పత్రం అందగా, పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తుదారు విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన వినతిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్, జూలై 6, ప్రభాతవార్త
నిజాంపేట్ ఫేజ్1లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్య క్రమాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పార దర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని, ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరు మౌళేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సత్యప్రసాద్, ఫిలిప్స్, దినేష్, శ్రీనివాసులు, వెంకట్రావు, కృష్ణ, యాదిగిరి, కృష్ణాగౌడ్, ధర్మారావు, రవి, అప్పారావు, వెంకటేష్, విజయ కుమార్, అశోక్, కిట్టు, వెంకటేష్, రమేష్, నగీన్‌తో పాటు ఫేజ్1 వాసులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

పర్యావరణ, అటవీ శాఖల బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి: మంత్రి కొండా సురేఖ

జూబ్లీహిల్స్, జూలై 6, ప్రభాతవార్త:
పర్యావరణ, అటవీ శాఖలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామ య్యార్‌కు సూచించారు. ఇటీవల అటవీ, పర్యావరణ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన శైలజా రామయ్యర్ సోమవారం జూబ్లీహిల్స్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ, వన మహోత్సవం, వన్యప్రాణులు, జీవవైవిధ్య సంరక్షణ, అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడవుల సంరక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సూచించారు. శైలజా రామయ్యర్ నాయకత్వంలో శాఖలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా అటవీ, పర్యావరణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పలు కార్యక్రమాలపై మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మధ్య సంక్షిప్తంగా చర్చ జరిగింది.

నేడు కరెంట్ లేని ప్రాంతాలు..

బేగంబజార్, జూలై 6ప్రభాతవార్త: బేగంబజార్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగామంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు బేగంబజార్ డివిజనల్ ఇంజనీర్ అన్నయ్య తెలిపారు. దూల్‌పేట్ 11 కెవి విద్యుత్ యుజి,11 కెవి మహాలక్ష్మినగర్ ఫీడర్ పరిధిలోని ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12గంటల 30 నిమి షాల వరకు మినిస్టేడియం, బాల్‌రాం గల్లీ, దూల్‌పేట్, మహాలక్ష్మినగర్, శివ లాల్‌నగర్, కుమ్మరివాడి, మార్వాడి బస్తీ, దూల్‌పేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివే స్తారన్నారు. జాలి హన్‌మాన్ 11 కెవి ఫీడర్, 11 కె.వి పురా నాపూల్‌ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయం త్రం 5గంట ల 30నిమిషాల వరకు జాలిహన్‌మాన్, బడిగల్లీ, మహంకాళీ టెంపుల్, జుంగురుబ స్తీ, సీత్లామాత టెంపుల్, హెచ్‌పిపెట్రోల్ పంపు, లేబర్‌అడ్డా, ఊర్‌వాడి, సేవాదల్ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ అన్నయ్య తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS

BUSINESS
★ NEXFORD KIDS INTERNATIONAL
Start Your Own Preschool Complete Support Low Investment Call: 8885733772.
(Ro.No.13612)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణా ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
బోయిన్‌పల్లి సర్కిల్-03 ప్రకటన

నిట్ నం. 13/DB/EE-II/Bowenpally Circle/MMC/2026-27, తేది: 06.07.2026. 32CH ఎమ్‌బెడెడ్ 4K NVR యొక్క సరఫరా, రవాణా, స్థాపన, టెస్టింగ్ మరియు కమిషనింగ్. క్ర.సం.1, నిట్ నం: పైన పేర్కొన్నది. వివరణ: డిపార్ట్‌మెంట్‌చే అనుమతి పొందిన సమానమైన లేదా OEM, UL, CE, FCC సర్టిఫైడ్ తయారీలు: బోస్/హనీవెల్/మ్యాట్రిక్స్/యాక్సిస్ నుండి పొందవలసిన OEM పీరియడ్ ప్రకారం 5 సంవత్సరాలు వారెంటీ కలుపుకొని, టూవే కమ్యూనికేషన్ సపోర్ట్ కలిగిన, 12TB ఆడియో ఇన్‌పుట్ మరియు అవుట్‌పుట్ వరకు BAY ఒక్కొక్కటి 32CH ఎమ్‌బెడెడ్ 4K NVR 4 SATA స్థాపన యొక్క సరఫరా, రవాణా, స్థాపన, టెస్టింగ్ మరియు కమిషనింగ్. యూనిట్: ఒక్కొక్కటి. పరిమాణం: 1. గమనిక 1) సంస్థ/ఏజెన్సీ యొక్క లెటర్ హెడ్‌పైన 10.07.2026న లేదా ముందు సీల్డ్ కొటేషన్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-03, MMC కార్యాలయానికి దాఖలు చేయవలెను. II) కోటెడ్ రేట్‌పై GST 18% అదనంగా ఉంటుంది. III) లెటర్ హ్యాడ్‌పై GST నం. తప్పక పేర్కొనవలెను.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-03, MMC
DIPR.No.5630-PP/CL/Advt/1/2026-27, తేది: 06.07.2026

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR
O.S. No. 264 of 2026
Between:
DEVASANI PADMA & OTHERS ...Plaintiffs
AND
1. K. SRINIVAS.
2. THE MRO, HAYATHNAGAR.
3. All Concerned ...Defendants
NOTICE
To,
All Concerned ...Defendant No.3
Please take notice that the above named plaintiffs filed a suit for declare the plaintiffs are the absolute owner and possessor of the Ground Floor House No: 5-5-1226, in Plot No. 31/B, admeasuring 233 Sq.Yards or its equivalent to 195.72 Sq.Mtrs., in Survey No. 16 (Part), situated at Sahebnagar Khurd, Chintalkunta Village, Vanasthalipuram, Ranga Reddy District, presently under Jurisdiction of Sub Register Vanasthalipuram and bounded by: East: 30 Feet Road, West: Owner's Land, South: Owner's Land, North: Plot No: 31/A.
If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and the legal heir of Late VENGALA VENKATESHAM S/o LATE V.RAJA LINGAM they may appear before the Hon'ble Court on Dt: 28/07/2026 at 10:30 A.M., if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.
//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- M/s. CH. SURESH, K. RAMA MURTHY
Advocates,
Plot No.149, H.No.4-13-86/11, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad-70. Cell: 98485 97228,
Counsel for the Plaintiffs

PUBLIC NOTICE
The General Public is hereby informed that my clients have entered into an Agreement of Sale with 1. Sri. TIKKAVARAPU ADITYA REDDY S/O. TIKKAVARAPU UTTAM REDDY, aged 33 yrs, Occ: Business, Residing in Plot No. 90, Road No.2, Banjara Hills, Hyderabad - 500034 and 2. Smt. THIKKAVARAPU RAJESWARI W/O.THIKKAVARAPU RAJAGOPAL REDDY, aged 80 yrs, House Wife, Residing in H.No.6-3-1089/A/4, Gulm Har Evenue, near Villa Mary College, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500082., for purchase of the property mentioned herein:
1. All that the Agricultural land to an extent Ac 0-19.50 Gts., under Survey No. 383/పి1/1 (parental Sy.No. 383), Situated at Tellapur Village, Ramachandrapuram Mandal, Sangareddy District, Telangana State, having bounded by;
NORTH : Land in Sy.No. 383 (Part).
SOUTH : Land in Sy.No. 385 (Part).
EAST : Land in Sy.No. 383 (Part),
WEST : Road.
If any Person/Bank/Financial Institution have any sort of claim, right, title or interest or any objections for the sale transaction, they should contact the under signed with their objections within 7 (Seven) days from the date of this publication. If no objection/s are received within the said specified period, my client will proceed with the said transaction treating the said property is free from all encumbrances and claims.
GAURAV KWATRA
ADVOCATE
3-6-728, M1 & M2 "Sunny Palace" Above HDFC BANK, Himayathnagar, Hyderabad -500029
E-Mail: advocatekwatra@gmail.com
Mobile No 9885058221

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్

నేరేడ్‌మెట్ జూలై 6 (ప్రభాతవార్త): మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సం వత్సరం డిగ్రీ విద్యార్థుల కోసం సోమవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా చేరిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రాధాన్యత, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, ఉపాధి అవకాశాలు, కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలపై అధ్యాపకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ, డిగ్రీ విద్య జీవితాన్ని మలిచే కీలక దశ అని, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణగా చదివితే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని అన్నారు. కళాశాలలో అందిస్తున్న విద్యా, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అడవి రాజు విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని అనుసరించాలని సూచించారు. ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్ నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలపై వివరించారు. అకడమిక్ సమన్వయకర్త గుణాకర్ అకడమిక్ క్యాలెండర్, పరీక్షల విధానం, విద్యార్థుల బాధ్యతలు, కళాశాల నిబంధనలను వివరించారు. అధ్యాపకులు విద్యార్థి కేంద్రిత బోధన, కెరీర్ మార్గదర్శకత్వం, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, సహపాఠ్య కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించి, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, గ్రంథాలయం, ప్రయోగశాలలు, వివిధ విభాగాలు సహా కళాశాల సౌకర్యాలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత, డాక్టర్ స్వాతి, ప్రొఫెసర్ వెంకటరెడ్డి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ మల్లిక, డాక్టర్ వినోద్ కుమార్, పి. వనజ, డాక్టర్ జగన్, డాక్టర్ అహల్య, పి. శైలజ, స్కాలర్‌షిప్ ఇన్‌చార్జి రాజేశ్ బాబు అధ్యాపకులు, పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి: బట్టు దాస్ రావు

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దళిత, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బట్టు దాస్ రావు తదితరులు

మలక్ పేట, జూలై 6, ప్రభాతవార్త: దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని దళిత, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బట్టు దాస్ రావు పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలతో కలిసి బట్టు దాస్ రావు ముసారాంబాగ్ లోని బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, దళిత వర్గాల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సదా చిరస్మరణీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలు

సమావేశంలో మాట్లాడుతున్న శేఖర్ రెడ్డి.

హయత్ నగర్, జులై 6 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చడం సరైనది కాదని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మోటే నరసింహ, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి విమర్శించారు. హయత్ నగర్ మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నిర్మాణ మహాసభలకు హాజరైన వారు మాట్లాడుతూ... వీరోచిత పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కార్పొరేట్లకు అను కూలంగా 4 లేబర్ కోడ్‌లుగా మార్చ డాన్ని వారు తీవ్రంగా ఖండించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేసి, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం మహా సభల్లో నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శు లుగా చెందిరాము, గోల్కొండ నాగరాజు బీఓసీ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీను, సామెల్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కార్య క్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

తార్నాక స్ట్రీట్ నెం.3 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా శ్రీరామ్ వెంకటేష్

కాలనీ వాసుల చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకుంటున్న డా. శ్రీరాం వెంకటేష్

తార్నాక, జులై 7 ప్రభాతవార్త : తార్నాక స్ట్రీట్ నెం.3 వెల్ఫేర్ అసోసియేషన్‌కు బీజేపీ నాయకులు డా. శ్రీరామ్ వెంకటేష్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికల సందర్భంగా కాలనీవాసులు, అపార్ట్‌మెంట్ ప్రతినిధులు, వాణిజ్య సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డా. శ్రీరామ్ వెంకటేష్ కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా నిరక్ష్యాన్లికి గురైన పార్కును సొంత నిధులతో అభివృద్ధి చేసి ఆయుర్వేద పార్కుగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. కాలనీలో పచ్చదనాన్ని పెంచడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు. కాలనీవాసుల సమస్యలను తెలుసుకునేందుకు "కాలనీ సమస్యల డ్రాప్‌బాక్స్" ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్, పారిశుద్ధం, భద్రత తదితర సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే కాలనీలో చేపట్టే అభివృద్ధి పనులు, పరిష్కరించిన సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ప్రతి నెలా "కాలనీ న్యూస్ లెటర్" విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా అడ్వకేట్ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా మధు, మహ్మద్ అస్లాం పాషా, ఖజాంచిగా వెంకట సుబ్బారావు, కార్యవర్గ సభ్యురాలిగా జాయ్ మెర్సీ ఎన్నికయ్యారు. నూతన కమిటీ నాయకత్వంలో కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామనే ఆశాభావాన్ని కాలనీవాసులు వ్యక్తం చేశారు.



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ షకిల్ తదితరులు

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ అక్బర్, చిత్రంలో నాయకులు బొట్టు శ్రీనివాస్, ధర్మేందర్ ,గోపాల్ తదితరులు

నేరేడ్‌మెట్ చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

మల్కాజ్గిరి చింతలబస్తిలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాబు సత్యనారాయణ, మోహిన్,సలీం, కిషోర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు

బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ అతిథిగా విచ్చేసి చింతల బస్తి,మల్కాజ్గిరి లో ఉన్న వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

హబ్సిగూడలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న డివిజన్ అధ్యక్షుడు కంది శ్రవణ్‌కుమార్‌రెడ్డి తదితరులు



మీర్‌పేట్ డివిజన్-60లోని కమలానగర్, డిఎన్ఆర్ కాలనీ రోడ్డులో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న అర్కల భూపాల్‌రెడ్డి, మాదరి రమేష్ తదితరులు

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు : పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, జూలై 6 ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సాగుతున్న ప్రజా పాలన, అభివృద్ధి పనులు చూసి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఆయన బొమ్మను పెట్టుకునే పరిస్థితి వచ్చిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగంరెడ్డి ఆధ్వర్యంలో రిటైర్డు ఉపాధ్యాయురాలు కొల్లూరి ఉషారాణి, గవ్వల సంతోష్ కుమార్‌తో పాటు ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాఘవేంద్రకాలనీలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. ఉప్పల్ చెరువుల సుందరీకరణకు రూ. 150 కోట్లు కేటాయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కాజేసి మోసం చేసిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేక ప్రజలతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెరువులలో ఒక్క తట్టెడు మట్టి కూడా తీయకుండా నిధులు కాజేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చెరువుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగంరెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కొల్లూరి ఉషారాణి,గవ్వల సంతోష్, చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు రేణుక,సంధ్య, శ్రీలత, భార్గవి, భవాని, కుమారి, మోనిక, గురురాజ్, చందు,

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, ఆకిటి ఆగంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న నేతలు

శ్యామ్, దుర్గ ప్రసాద్, విట్టల్, నర్సింగ్, విమల్, ముఖేష్ యాదవ్, అభిలాష్ యాదవ్, శివ, సందీప్ యాదవ్, అఖిల్ యాదవ్, బన్నీ, పాండు, చరణ్ , అజయ్, భాను, ధీరజ్,అఖిల్, ప్రకాష్,శివ రామ్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బజారు జగన్నాదజ్ గౌడ్, చిలుకానగర్, హబ్సిగూడ, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు నల్లవెల్లి మహేందర్, కంది శ్రవణ్ రెడ్డి, ఈగ ఆంజనేయులు, ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేశ్వరి, ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ , మంచాల రఘు ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పస్తం శ్రీరాములు, సందీప్, బొట్టు రాజేష్, అమర్, ఇస్రాద్, తూర్పాటి జంగయ్య, నారోజు రాధాకృష్ణ, అమర్,ఎడ్ల అంజయ్య, పస్తం శ్రవణ్, జహంగీర్,శోభా రెడ్డి, జ్యోతి,,రంగమ్మ, సత్యం, సోను గౌడ్, కిరణ్, దుర్గా పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు తొర్రూర్‌లో రూ.338 కోట్లతో వేయనున్న రోడ్లకు శంకుస్థాపన

హయత్ నగర్, జులై 6 ప్రభాతవార్త : ఎల్బీనగర్-ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో 338 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నాలుగు లైన్ల రహదారుల నిర్మాణానికి మంగళవారం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ఉదయం 10:30 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక రహదారి ప్రాజెక్టుల ద్వారా ఇబ్రహీంపట్నం మరియు ఎల్బీనగర్ నియోజక వర్గాల పరిధిలోని తుర్కయాంజాల్, తొర్రూర్, పెద్ద అంబర్పేట్, కుంట్లూరు, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్ సదుపాయాలతో కూడిన ఆధునిక ఫోర్ లైన్ రహదారులు నిర్మించ బడనున్నాయన్నారు. ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన, నాణ్యమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపు లభించనుందని ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, గ్రామీణ-పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారులను ఆధునికీకరించే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని వివరించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీం

మాట్లాడుతున్న మల్ రెడ్డి రాంరెడ్డి.

పట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరవనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నూతనంగా వేయనున్న రోడ్లు..

హయత్‌నగర్ - తొర్రూరు - కోహెడ - అనాజ్‌పూర్...
అనాజ్‌పూర్ - అబ్దుల్లాపూర్‌మెట్ - బండరావిర్యాల...
హయత్‌నగర్ - కుంట్లూరు - పసుమాముల - తారామతిపేట...
సాగర్ రోడ్డు - ఇంజాపూర్ - తొర్రూరు - బ్రాహ్మణపల్లి - రాగన్నగూడ...
సాగర్ రోడ్డు - ఇంజాపూర్ - హయత్‌నగర్.

బడంగ్‌పేట్ సర్కిల్‌లో పకడ్బందీగా చురుకుగా సాగుతున్న సర్ ప్రక్రియ

సరూర్‌నగర్, జూలై 6 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) ప్రక్రియ పకడ్బందీగా చురుకుగా జరుగుతున్నదని డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య వెల్లడించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి అనర్హులు జాబితాలో లేకుండా చేసేందుకే భారత ఎన్నికల సంఘం గత జూన్ 25వ తేదీ నుండి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ప్రక్రియ నిర్వహిస్తున్నదని వివరించారు. ఈ నెల జూలై 24వ తేదీ వరకు కొనసాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్‌లో ప్రస్తుతం ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓలు ఇంటింటికి వెళ్ళి ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు. ఇప్పటికే ఎస్ఐఆర్‌ను విజయవంతం చేయడానికి బిఎల్ఓలకు, బిఎల్ఎలకు, ఆర్‌పిలకు, ఓబిలకు తదితరులకు అవగాహన సమావేశాలు నిర్వహించి బూత్ లెవల్ ఏజెంట్లు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాలు కూడా చేశామని డిసి పేర్కొన్నారు. అదే విధంగా క్షేత్ర స్థాయిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన కల్పించడానికి నిర్దేశిత ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. ముఖ్యంగా ఆటోల ద్వారా స్వచ్ఛ వాహనాల ద్వారా మైక్ అనౌన్స్‌మెంట్ చేయించడం జరిగిందని వెల్లడించారు. అయితే ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ నేపథ్యంలో ఓటర్లు సరిగ్గా

బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ వివరాలు, పురోగతిని వివరిస్తున్న డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య

పూరించి బిఎల్ఓలకు మాత్రమే అందజేయాలని డిసి తెలిపారు. ఫారాలను నింపే క్రమంలో ఏమైనా సందేహాలు, ఇబ్బందులు ఉంటే సదరు బిఎల్ఓలు సహాయం అందిస్తారని ఆయన తెలియజేశారు. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో అర్హులైన ఓటర్లు జాబితాలో చేర్చడమే లక్ష్యంగా ఎస్ఐఆర్ ప్రక్రియ సాగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పక్షాల వారు ఎస్ఐఆర్‌లో భాగస్వాములై ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని ఆయన కోరారు. రాజకీయ పార్టీల వారితో పాటు కాలనీ సంఘాల వారు ఓటర్లను చైతన్యపరచి ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని ఆయన అన్నారు. సర్కిల్ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజల్లో మరింత ప్రచారం, అవగాహన అవసరమని డిసి సమ్మయ్య వ్యాఖ్యానించారు. అనంతరం ఆయన ఓటర్లు ఏ విధంగా ఎన్యూరమేషన్ ఫారం పూరించాలో సవివరంగా తెలియజేశారు.

ప్రతి ఒక్కరు ఓటును భద్రపరుచుకోవాలి

అందజేస్తున్న డాక్టర్ విజయరంగ

ఎల్.బి.నగర్, జులై 6 ప్రభాతవార్త: రాజ్యాంగం మనకు కల్పించిన ఓటును ప్రతి ఒక్కరు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బి.విజయరంగ పేర్కొన్నారు. చైతన్యపురి, కొత్తపేట డివిజన్ల పరిధిలోని మారుతినగర్ లో సోమవారం ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో బిఎల్ఓలు, బిఎల్ఏలతో కలిసి ఇంటింటికి తిరిగి ఓటర్లకు వెరిఫికేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ఎస్ఐఆర్ ద్వారా భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సేఫ్టీ నిబంధనలను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకోవాలి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జాహెద్

ఎల్.బి.నగర్, జులై 6 ప్రభాతవార్త: సేఫ్టీ నిబంధనలను పట్టించుకోలేదు కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహెద్ విజ్ఞప్తి చేశారు. సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలోని నారాయణ కళాశాల యాజమాన్యం గ్రౌండ్ ఫ్లోర్, సెల్లార్ లలో ప్రిన్సిపల్ ఛాంబర్ కెమిస్ట్రీ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కింగ్ ఇతర సౌకర్యాల కోసం కేటాయించిన గ్రౌండ్ ఫ్లోర్లను కళాశాల నిర్వహణ కోసం వినియోగించుకోవడం వల్ల విద్యార్థుల పరిస్థితి ఇబ్బందిగా మారుతుందన్నారు. ఏదైనా ఆకస్మిక ప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. పార్కింగ్ సౌకర్యం కల్పించకపోవడంతో ప్రతిరోజు కాలనీవాసులకు ఆ దారి గుండా ప్రయాణించే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో కాలనీ వాసులు కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఫైర్ సేఫ్టీ నియమ నిబంధనలను గాలికి వదిలేస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బో బద్రి గౌడ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో డాక్టర్.శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పిస్తున్న వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు.

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వాణినగర్, గౌతమ్‌నగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బిజెపి నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్.ఎస్. లక్ష్మణ్ డివిజన్ అధ్యక్షుడు, మేడ్చల్-మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్,గణేష్,ఆనంద్ గోవిల్కర్,వాసంశెట్టి శ్రీనివాస్,బగత్ సాగర్,వెంకట్ కిషోర్,అమర్‌నాథ్,సుబ్బన్ రాజేష్, సుబ్బన్ ప్రకాష్, బలరాం, నరసింహ,గోపాల్ పలువురు సీనియర్

ఉప్పల్ జోన్‌లో ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

ఉప్పల్, జూలై 6 ప్రభాతవార్త : ఉప్పల్ జోన్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పలువురి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ 3, ఇంజనీరింగ్ 8, ఇతర మున్సిపల్ సేవలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. మొత్తం 11 దరఖాస్తులు స్వీకరించినటు తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతి పత్రాన్ని నమోదు చేసి, సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యల కోసం పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, జోన్ విభాగాధిపతులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ రాధిక గుప్తా తదితరులు

రోడ్లపై మురుగు పరుగులు.. పట్టించుకోని అధికారులు

రోడ్డు పక్కనే ఇళ్ల మధ్య మురికి కుంట

హయత్ నగర్, జులై 6 ప్రభాతవార్త : కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని పాలకులు చెబుతున్న మాటలు నీటి మూట లుగా మిగిలిపోతున్నాయి. గ్రామాలు నగర పంచాయతీలుగా మున్సిపాలిటీలుగా ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలోకి మారినా సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది. సరైన డ్రైనేజీ సదుపాయాలు లేక ప్రజలు మురుగు దుర్గంధం, దోమలతో సతమతం అవుతున్నారు. నాగోల్ సర్కిల్ పరిధిలోని పెద్ద అంబర్ పేట, కుంట్లూరు డివిజన్ల పరిధిలో రోడ్లపై పారుతున్న మురుగు నీరు దీనికి నిదర్శనంగా చెప్పవచ్చు. కుంట్లూరు నుండి పసుమాములకు వెళ్లే దారిలో వై జంక్షన్ దాటిన తరువాత రోడ్డు పక్కనే మురుగునీరు పెద్ద కుంటలా మారింది. అక్కడినుండి రోడ్డుపై మురుగు పరుగులు పెడుతోంది. ఇక పెద్ద అంబర్ పేట నుండి పసుమాములకు వెళ్లే దారిలో అదే పరిస్థితి నెలకొంది. సబ్ స్టేషన్ వెళ్లే రోడ్డుపై ఎదురుగా మురుగు రోడ్డు పక్కన పారుతోంది. మురుగు కారణంగా దుర్గ